News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :132 | ఖమ్మం | ఆదివారం, జూన్ 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## వారెవ్వా టీమిండియా...

# టీ20 వరల్డ్ కప్ మనదే

టీ20 వరల్డ్ కప్ విజేతగా అవతరించిన రోహిత్ సేన

ఫైనల్లో 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం

అద్భుతంగా బౌలింగ్ చేసిన హార్దిక్ పాండ్యా, బుమ్రా

రాణించిన కోహ్లీ, అక్షర్ పటేల్

వివరాలు 2లో..

**కప్పు దరిచేరె.. విజేతగా వీడ్కోలు**

ఓహ్ గాడ్.. ఎన్నాళ్లకెన్నాళ్లకు.. మొత్తానికి 17 ఏళ్ల సుదీర్ఘ ఎదురుచూపులకు తెర పడింది. టన్నుల కొద్దీ టాలెంట్ ఉన్నా అందకుండా ఊరిస్తోన్న టీ20 టైటిల్ టీమిండియా దరి చేరింది. అజేయ ఆటతీరుతో దూసుకెళ్లిన రోహిత్ సేన అంతిమ సమరంలోనూ అదే సత్తా చూపింది. విరాట్ కోహ్లీ తన కెరీర్ చివరి టీ20లో ఫామ్‌ను చాటుకోగా.. బౌలర్లు ఒత్తిడికి లోనుకాకుండా తుదిపోరుకు చక్కటి ముగింపునిచ్చారు. ఓ మాదిరి ఛేదనలో క్లాసెన్ గుబులు రేపినా.. చివరి 5 ఓవర్లలో 30 పరుగులే ప్రత్యర్థికి కావాల్సి వచ్చినా భారత్ బెదరలేదు. స్టార్ పేసర్ బుమ్రా పరుగులను కట్టడి చేయగా.. ఐపీఎల్‌లో తీవ్ర విమర్శలకు గురైన హార్దిక్ నేటి ఫైనల్లో హీరోగా నిలిచాడు. క్లాసెన్ వికెట్‌తో పాటు చివరి ఓవర్‌లోనూ రెండు వికెట్లతో ప్రభావం చూపాడు. దీంతో గెలవాల్సిన చోట సఫారీలు తడబడగా.. ఒత్తిడికి లోనుకాని భారత్ విశ్వవిజేతగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది.

### డబ్బే డబ్బు

- మొత్తం ప్రైజ్‌మనీ: రూ. 93.78 కోట్లు
- చాంపియన్‌కు : రూ. 20.42 కోట్లు
- రన్నరప్‌కు : రూ. 10.67 కోట్లు
- సెమీస్‌లో ఓడిన జట్టుకు : రూ. 6.56 కోట్లు
- సూపర్-8 పరాజితులకు : రూ. 3.18 కోట్లు
- 9 నుంచి 12వ స్థానం జట్లకు : రూ. 2.06 కోట్లు
- 13 నుంచి 20వ స్థానం జట్లకు: రూ. 1.87 కోట్లు
- ఒక్కో మ్యాచ్‌కు: రూ. 25.97 లక్షలు

## హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం



- టెక్స్ టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తాం: రేవంత్ రెడ్డి
- వరంగల్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కైటెక్స్, యంగ్ వన్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించాలని సూచన
- ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించాలన్న సీఎం
- టెక్స్‌టైల్ కోసం భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తామని హామీ

**సీకే న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాద్‌తో పాటు సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష

వివరాలు 2లో..



# కప్పు దరిచేరె.. విజేతగా వీడ్కోలు

ఉత్కంఠభరితంగా ముగిసిన టీ20 వరల్డ్‌కప ఫైనల్లో భారత్ చాంపియన్‌గా నిలిచింది. శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో రోహిత్ సేన 7 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో 2007 తర్వాత మరోసారి ఈ మెగా టోర్నీని కైవసం చేసుకున్నట్టయ్యింది. అలాగే 2011 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా జట్టుకిదే తొలి వరల్డ్‌కప్. అటు మొదటిసారి ఐసీసీ టోర్నీలో ఫైనల్‌కు చేరిన దక్షిణాఫ్రికా విజయం అంచులవరకు వచ్చినా చివర్లో మ్యాచ్‌ను చేజార్చుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (59 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 76), అక్షర్ పటేల్ (31 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 47), శివమ్ దూబె (16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) రాణించారు. కేశవ్, నోకియాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసి ఓడింది. క్లాసెన్ (27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 52), స్టబ్స్ (31), డికాక్ (39), మిల్లర్ (21) రాణించారు. హార్దిక్‌కు మూడు.. బుమ్రా, అర్ష్‌దీపలకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా విరాట్, ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా బుమ్రా నిలిచారు.

**చివర్లో పేసర్ల కట్టడి:** ఓ మాదిరి ఛేదనలో సఫారీలు క్లాసెన్, స్టబ్స్ ధాటికి విజయం వైపు సాగినా.. డెత్ ఓవర్లలో బుమ్రా, హార్దిక్ ధాటికి పూర్తిగా తేలిపోయారు. రెండో ఓవర్‌లో బుమ్రా కళ్లు చెదిరే బంతితో ఓపెనర్ హెన్‌డ్రిక్స్ (4)ను బౌల్డ్ చేయగా.. ఆ వెంటనే కెప్టెన్ మార్‌క్రమ్ (4)ను అర్ష్‌దీప్ వెనక్కి పంపాడు. 12 రన్స్‌కే రెండు వికెట్లు కోల్పోయిన దశలో ఓపెనర్ డికాక్‌కు స్టబ్స్ జత కలిశాడు. మరో ఆరు ఓవర్ల పాటు ఈ జోడీ భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. కనీసం ఓ బౌండరీ ఉండేలా చూసిన వీరు స్కోరును సైతం పది పరుగుల రన్‌రేట్‌తో పరిగెత్తించారు. అయితే తొమ్మిదో ఓవర్‌లో స్వీప్ షాట్ కోసం వెళ్లి స్టబ్స్ బౌల్డయ్యాడు. అక్షర్ ఈ వికెట్ తీయడంతో మూడో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే డికాక్‌ను అర్ష్‌దీప్ అవుట్ చేయడంతో మ్యాచ్ ఇరువైపులా మొగ్గు చూపింది. కానీ క్రీజులో హిట్టర్లు క్లాసెన్, మిల్లర్ ఉండడంతో పరుగుల వేటలో ఇబ్బంది పడలేదు.

స్పిన్నర్లు అక్షర్, కుల్దీపను లక్ష్యంగా చేసుకున్నారు. 14వ ఓవర్‌లో మిల్లర్ 4,6తో 14 రన్స్ రాబట్టగా.. 15వ ఓవర్‌లో క్లాసెన్ ఏకంగా 4,6,6,4తో 24 పరుగులు సమకూర్చడంతో సమీకరణం 30 బంతుల్లో 30 రన్స్‌కు మారింది. ఒక్కసారిగా మ్యాచ్ సఫారీల వైపు మొగ్గినట్టు కనిపించడంతో భారత్‌లో ఆందోళన నెలకొంది. అయితే చివరి నాలుగు ఓవర్లలో భారత బౌలర్లు చెలరేగారు. 16వ ఓవర్‌లో బుమ్రా 4 పరుగులే ఇవ్వగా.. 17వ ఓవర్‌లోనూ పాండ్యా నాలుగు పరుగులే ఇచ్చి ప్రమాదకర క్లాసెన్ వికెట్ తీయడంతో భారత్ శిబిరంలో సంబరాలు నెలకొన్నాయి. ఐదో వికెట్‌కు ఈ జోడీ 22 బంతుల్లోనే 45 పరుగులు జత చేసింది. ఓ సూపర్ ఇన్‌స్వింగర్‌కు జాన్సెన్ (2) వికెట్ తీసిన బుమ్రా 18వ ఓవర్‌లో 2 పరుగులే ఇచ్చాడు. ఈ దశలో 12 బంతుల్లో 20 రన్స్ కావాల్సి రావడంతో సఫారీలు ఒత్తిడిలో పడ్డారు. మిల్లర్ క్రీజులో ఉన్నా షాట్లు ఆడలేకపోయాడు. ఇక ఆఖరి ఓవర్‌లో 16 పరుగులు అవసరమయ్యాయి. హార్దిక్ వేసిన వైడ్ ఫుల్ టాస్‌ను మిల్లర్ భారీ సిక్సర్‌గా మలిచే ప్రయత్నంలో సూర్య సూపర్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. రబాడ (4) ఓ ఫోర్ సాధించినా ఐదో బంతికే తను అవుటయ్యాడు. దీంతో భారత్ సంబరాలు ఆకాశాన్నంటాయి.

**విరాట్-అక్షర్ నిలబెట్టారు..:** బంతి నేరుగా బ్యాట్‌పైకి వస్తుందన్న అంచనాతో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆరంభంలో బౌలర్లకు పట్టు లభించడంతో 34 పరుగులకే రోహిత్ (9), పంత్ (0), సూర్యకుమార్ (3)ల వికెట్లను కోల్పోయిన జట్టు షాక్‌కు గురైంది. కానీ పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్న విరాట్ కోహ్లీ విలువైన ఇన్నింగ్స్‌తో అండగా నిలవగా.. హిట్టర్ పాత్రలో అక్షర్ సహకరించాడు. దీంతో సఫారీల ముందు జట్టు సవాల్ విసిరే స్కోరును ఉంచింది. రెండో ఓవర్‌లోనే స్పిన్నర్ కేశవ్ మహరాజ్.. రోహిత్, పంత్‌ల వికెట్లు తీశాడు. ఇక ఐదో ఓవర్‌లో సూర్యను రబాడ కట్టడి చేశాడు. వాస్తవానికి తొలి ఓవర్‌లోనే కోహ్లీ మూడు ఫోర్లతో 15 రన్స్ అందించి జోష్‌ను నింపినా.. ఆ తర్వాత వికెట్ల పతనంతో అతడితో పాటు అక్షర్ జాగ్రత్తగా ఆడాల్సి వచ్చింది. మధ్య ఓవర్లలో పేసర్లు జాన్సెన్, నోకియా రన్స్‌ను నియంత్రించారు. అయితే అడపాదడపా అక్షర్ సిక్సర్లతో స్కోరులో కాస్త కదలిక కనిపించింది. కానీ 14వ ఓవర్‌లో లేని పరుగు కోసం వెళ్లిన అక్షర్ దురదృష్టవశాత్తు రనౌటయ్యాడు. దీంతో నాలుగో వికెట్‌కు 72 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. వచ్చీ రాగానే దూబె సిక్సర్‌తో ఆకట్టుకోగా.. అటు నెమ్మదిగా ఆడుతూ వచ్చిన విరాట్ 48 బంతుల్లో ఫిఫ్టీ పూర్తయ్యాక జోరు పెంచాడు. 18వ ఓవర్‌లో 6,4తో 16 రన్స్ రాగా.. తర్వాతి ఓవర్‌లో 4,2,6తో 12 రన్స్ అందించి జాన్సెన్‌కు చిక్కాడు. అప్పటికే దూబెతో కలిసి ఐదో వికెట్‌కు 33 బంతుల్లో 57 పరుగులు జత చేశాడు. అయితే చివరి ఓవర్‌లో దూబె, జడేజా (2) వికెట్లను తీసిన నోకియా 9 పరుగులే ఇవ్వడంతో భారత స్కోరు 180లోపే ముగిసింది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. భారత జట్టు విశ్వవిజేతగా ఆవిర్భవించి దేశ క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆనందోత్సాహాల్లో మునిగిన వేళ.. 35 ఏళ్ల విరాట్ ఊహించని నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల నుంచి తక్షణమే వైదొలుగుతున్నట్టు ప్రపంచ కప్ ఫైనల్ ముగిసిన క్షణాన ప్రకటించాడు. 59 బంతుల్లో 76 పరుగులు చేసి టీమిండియా విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించిన కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. 'నేను ఆశించింది ఈ వరల్డ్ కప్పే. అది అందుకున్నా. దాంతో ఇదే నా చివరి మ్యాచ్' అని అవార్డుల ప్రదాన కార్యక్రమానికి ముందు మాట్లాడుతూ విరాట్ వెల్లడించాడు. 'మనం పరుగులు సాధించలేమని భావించే రోజు ఒకటి వస్తుంది. భగవంతుడు గొప్పవాడు. రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇంతకు మించిన తరుణం లేదు' అని కోహ్లీ అన్నాడు.

# డీఎస్ కన్నుమూత..

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, మాజీ ఎంపీ, ఉమ్మడి రాష్ట్రానికి పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) ఇకలేరు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో శనివారం తెల్లవారుజామున 3 గంటలకు గుండెపోటుతో మృతిచెందారు. ఆయన వయసు 75 ఏళ్లు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. చిన్న కుమారుడు అర్వింద్, బీజేపీ పార్టీ తరఫున రాజకీయాల్లో ఉన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి మరోసారి ఎంపీగా గెలుపొందారు. డీఎస్ తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కువ కాలం కాంగ్రెసలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ప్రత్యేకించి మలి విడత తెలంగాణ ఉద్యమం రోజుల్లో ప్రజల్లో ఉన్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను పార్టీ అధిష్ఠానం వద్ద గట్టిగా వినిపించారు. 'ట్రబుల్ షూటర్'గా పేరున్న డీఎస్, ఉమ్మడి రాష్ట్రంలో 2004, 2009లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుకావడంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి విశేషంగా కృషిచేశారు.

సోనియా గాంధీకి విధేయుడిగా కొనసాగిన ఆయన 2004లో బీఆర్‌ఎసతో కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకోవడంలో కీలకపాత్ర పోషించారు. నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లో 1948 సెప్టెంబరు 27న డీఎస్ జన్మించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. కొంత కాలం రిజర్వ్ బ్యాంకులో పనిచేశారు. అప్పట్లో నిజామాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి అర్గుల్ రాజారాం శిష్యుడిగా 1981లో డీఎస్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. నిజామాబాద్ అర్బన్ స్థానం నుంచి 1989, 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచారు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, వైఎస్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2011లో ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. 2013-15 మధ్య మండలిలో విపక్ష నేతగా కొనసాగారు. 2015 జూలై 2న ఆయన బీఆర్‌ఎసలో చేరారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆయన్ను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. బీఆర్‌ఎస్ తరఫున 2016 నుంచి 2022 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. నిరుడు ఆయన బీఆర్‌ఎస్‌ను వీడి మళ్లీ కాంగ్రెసలో చేరారు. తీవ్ర అనారోగ్య కారణాలతో పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు.

**నిజామాబాద్ అభివృద్ధిలో కీలకపాత్ర**

భివృద్ధికి డీఎస్ కృషిచేశారు. నిజామాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే కార్పొరేషన్ల ఏర్పాటుకు, నిజామాబాద్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిచేయించారు. ఉద్యమ రోజుల్లో జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటులో కీలకపాత్ర వహించారు. నిజామాబాద్‌లో రాజారాం స్టేడియం ఏర్పాటు చేయించడంతోపాటు వేలాది మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. నగరం పరిధిలో ఆయన పేరు మీద ధర్మపురి హిల్స్‌కాలనీ ఏర్పాటైంది.

**పార్టీకి విశేష సేవలందించారు: రేవంత్**

డీఎస్ మృతిపట్ల గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం డీఎస్ అవిశ్రాంతంగా పోరాడారని, ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. డీఎస్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ చీఫ్‌గా పనిచేసిన ఆయన, కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారని, తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలో తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని కొనియాడారు. డీఎస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్‌లోని బైపాసరోడ్డు పక్కన వ్యవసాయ క్షేత్రంలో జరగనున్నాయి. డీఎస్ పార్థివ దేహాన్ని శనివారం హైదరాబాద్ నుంచి నిజామాబాద్ ప్రగతినగర్‌లోని ఆయన ఇంటికి తరలించారు. అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. డీఎస్ అంత్యక్రియలకు రేవంత్ హాజరుకానున్నారు. డీఎస్ మృతిపట్ల ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన హుందాతనంతో కూడిన రాజకీయాలు చేశారని.. మంత్రి, ఎంపీగా తనదైన ముద్రవేశారని పేర్కొన్నారు.

బంజారాహిల్స్‌లోని డీఎస్ ఇంట్లో ఆయన పార్థివదేహం వద్ద కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, జూపల్లి, ఎంపీలు బలరాం నాయక్, ఈటల, విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, రఘునందన్ రావు, మాజీ ఎంపీలు వీహెచ్, కేకే, మాజీ స్పీకర్ పోచారం, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ప్రొఫెసర్ కోదండరాం నివాళులర్పించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుయాష్కీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా నివాళులర్పించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నేతలు మల్లు రవి, రేణుకాచౌదరీ, మధుయాష్కీ, జితేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని వెంకయ్యానాయుడు అన్నారు. పార్టీలు వేరైనా అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలో డీఎస్ చెప్పేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో డీఎస్ అజాతశత్రువులా మెలిగారని కేటీఆర్ అన్నారు. తమ కుటుంబానికి డీఎస్ సన్నిహితులని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

**శీనన్న ఇక లేడు: అర్వింద్**

తన తండ్రి మృతిపై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర ఆవేదనతో సోషల్ మీడియాలో భావోద్వేగంతో కూడిన పోస్టు పెట్టారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'అన్న అంటే నేనున్నానని ఏ ఆపదలోనైనా ఆదుకునే శీనన్న ఇకలేడు. ఐ విల్ మిస్‌యూ డాడ్' అని పోస్టులో పేర్కొన్నారు. ఆయన తనకు తండ్రి, గురువుతోపాటు రాజకీయాల్లో అన్ని నేర్పారని చెప్పారు. ప్రజల కోసం ఎలా పనిచేయాలో ఆయనను చూసి నేర్చుకున్నానని, ఆయన ఎప్పుడు తనవెంటే ఉంటాడని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న ఆయన తండ్రి మృతివార్త తెలియగానే హుటాహుటిన బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

**డీఎస్ కోరికను తీర్చిన కాంగ్రెస్**

డీఎస్ చివరి కోరికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తీర్చింది. తనకు రాజకీయ జీవితాన్ని, అత్యున్నత పదవులను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, భూమి మీద నుంచి తాను వెళ్లేటప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడిగానే వెళ్లాలన్నది తన కోరికని సన్నిహితుల వద్ద డీఎస్ చెప్పేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్లిన ఆయన.. తిరిగి సొంత గూటికి చేరాలని 2018 ఎన్నికల సమయం నుంచీ ప్రయత్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నియామకం తర్వాత.. ఆయనను కాంగ్రెసలోకి తీసుకువచ్చే ప్రయత్నాలూ జరిగాయి. ఈ క్రమంలోనే ఆయన మళ్లీ కాంగ్రెసకు దగ్గరయ్యారు. శనివారం డీఎస్ ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహంపై మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు, టీపీసీసీ సీనియర్ ఉపా?ధ్యక్షుడు నిరంజన్ కాంగ్రెస్ జెండాను కప్పారు. ఆయన మరణానికి సంతాప సూచకంగా గాంధీభవన్‌లో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు. ఫలితంగా డీఎస్ చివరి కోరికను కాంగ్రెస్ తీర్చినట్లయింది.

# హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీఎం ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించిన సీఎం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్ టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు సీఎం. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇక నుంచి ప్రతీ 20రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని.. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# అంజన్న చెంతన పవన్..

- మొదటి పేజి తరువాయి

ఇలవేల్పుగా కొలిచే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో దీక్షా వస్త్రాలు, తలపాగాతో ఆలయానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు మేళతాళాలతో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పవన్ కల్యాణ్‌కు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజ లు చేశారు. పవన్ కల్యాణ్ గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహిం చి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆశీర్వచనం అందించి శేష వస్త్రాన్ని, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కాగా, గతేడాది పవన్ కల్యాణ్ తన ప్రచార వాహనం వారాహికి కొండగట్టులోనే పూజలు చేసి.. ఏపీలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాను ఆశించిన ఫలితాలు రావడంతో అంజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు.

**భారీగా తరలివచ్చిన అభిమానులు...**

కొండగట్టుకు పవన్ కల్యాణ్ వస్తున్నారన్న సమాచారంతో ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆ ప్రాంతానికి చేరుకున్నారు. తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు. జై శ్రీరామ్, జై హనుమాన్, జై జనసేన, పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అభిమానుల కేకలు, కేరింతలు, ఈలలతో కొండగట్టు ప్రాంతం మారుమోగింది. పవన్ కల్యాణ్ రాక సందర్భంగా జగిత్యాల-కరీంనగర్ హైవే రోడ్డు నుంచి కొండగట్టుకు వచ్చే గుట్ట రోడ్డుకు ఇరువైపులా అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. దారి పొడవునా ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలికారు. అభిమానులకు ఆయన అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంతకుముందు కొండగట్టుకు వస్తున్న క్రమంలో సిద్దిపేట జిల్లా సరిహద్దులో పవన్‌కు ఘనస్వాగతం లభించింది. సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల, ములుగు మండలంలోని ఒంటిమామిడి, వర్గల్ వద్ద అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. పొన్నాల వద్ద తెలంగాణ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గజమాలను ఆయన స్వీకరించారు.

## మోదీని, బీజేపీని ఓడించాలని అంతర్జాతీయ శక్తులు కుట్ర చేశాయి

సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీని, బీజేపీని ఓడించాలని దేశవ్యాప్తంగా అంతర్జాతీయ శక్తులు కుట్రలు పన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ విజయం కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయని కాంగ్రెస్, మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. జూబ్లీహిల్స్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకి మెజార్టీ రాలేదన్నారు. నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపించారు. అందుకే, నాంపల్లిలో కాంగ్రెస్ ప్రచారమే నిర్వహించలేదన్నారు.

నాంపల్లిలో బీజేపీకి ఏకంగా 62 వేల ఓట్లు తగ్గాయని... అయినప్పటికీ ప్రజామద్దతుతో భారీ విజయం సాధించామన్నారు. ప్రధాని మోదీని ప్రపంచ దేశాధినేతలు ఆదరిస్తున్నారన్నారు. వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో దేశ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది తామే అన్నారు.

## పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ, వైసీపీలే

పోలవరం ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం నిన్న శ్వేతపత్రం విడుదల చేసిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన బాణీ వినిపించారు. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్టు... పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ, వైసీపీలే అని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు నిర్మించి 28 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్నది దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయం అయితే... పంతాలు, పట్టింపులకు పోయి జీవనాడి పోలవరంపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరొకటి కాదని షర్మిల విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా ఇచ్చిందని, కానీ మోదీ సర్కారు సవతి తల్లి ప్రేమ చూపించిందని, జాతీయ హోదా బాధ్యతను విస్మరించి పదేళ్ల పాటు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. "కేంద్రం నిర్మించాల్సిన ప్రాజెక్టును తానే కడతానని చెప్పి, పోలవరం సోమవారం అంటూ హడావిడి చేయడం తప్ప బాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం. రివర్స్ టెండరింగ్ పేరిట జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రూ.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం ఖరీదు రూ.76 వేల కోట్లు!

ప్రాజెక్టు కట్టాలంటే మరో ఐదేళ్లు పడుతుందని చెబుతున్న సీఎం చంద్రబాబు గారూ... ఇప్పుడు మోదీ పిలక మీ చేతుల్లోనే ఉంది, కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది... కాబట్టి, రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా పూర్తిస్థాయిలో నిధులు తీసుకువచ్చి పోలవరం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల పేర్కొన్నారు.

## ఎమర్జెన్సీ విషయంలో ప్రజలు 1977లోనే స్పష్టమైన తీర్పు ఇచ్చారు!

- మొదటి పేజి తరువాయి

ఎమర్జెన్సీ విషయంలో ప్రజలు 1977లోనే ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ఆమె హిందూ పత్రికలో ఎడిటోరియల్ కాలమ్ రాశారు. మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీటి పరీక్ష పేపర్ లీక్, మణిపూర్ అల్లర్లు సహా వివిధ అంశాలను ఆమె అందులో లేవనెత్తారు. ప్రజాతీర్పును ప్రధాని అర్థం చేసుకున్నారనడానికి ఒక్క ఆధారమూ లేదన్నారు. ఓటర్లు జూన్ 4న స్పష్టమైన తీర్పును ఇచ్చారన్నారు. ఆయన ఏకాభిప్రాయం విలువలను బోధిస్తారని... అదే సమయంలో నిందారోపణలకు అవకాశం కల్పిస్తారని విమర్శించారు.

లోక్ సభ స్పీకర్ ఎన్నికలో ప్రభుత్వంతో ఏకాభిప్రాయానికి ఇండియా కూటమి అంగీకరించిందన్నారు. అయితే సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ ఇవ్వాలన్నారు. తాము అడిగితే ప్రభుత్వం తోసిపుచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో సమతుల్యత, ఉత్పాదకతను పెంపొందించేందుకు విపక్ష కూటమి కట్టుబడి ఉందన్నారు. పరీక్షపే చర్చ చేసే ప్రధాని పరీక్ష పత్రాల లీకేజీపై మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఐడీకి రేషన్ మాఫియా కేసు

'కాకినాడ కేంద్రంగా వ్యవస్థీకృతమైన రేషన్ బియ్యం మాఫియాలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం ఉంది. పోర్టును ఆక్రమించి భారీ అక్రమాలకు పాల్పడింది. కాకినాడ నుంచే రేషన్ మాఫియా ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రెండోరోజు శనివారం కాకినాడ పోర్టులో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికాలో వివిధ పేద దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి రూ.వేల కోట్లు సంపాదించారు. రెండు రోజులపాటు వివిధ బియ్యం గోదాములు తనిఖీలు చేసి 12,915 టన్నులు బియ్యాన్ని సీజ్ చేశాం. లావన్ ఇంటర్నేషనల్, అయ్యప్ప ఎక్స్‌పోర్ట్సు, విశ్వప్రియ, సరళ ఫుడ్స్, సార్టెక్స్ ఇండియా, వీఎస్ రాజు, అశోకా, హెచ్1 గోదాముల నుంచి బియ్యం సీజ్ చేశాం. ఈ రేషన్ మాఫియాను పూర్తిగా ఛేధించే దిశగా సీఐడీకి అప్పగిస్తాం. సీఐడీ ద్వారా ఈ మాఫియా అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. పేదల బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ రూ.వేల కోట్లు సముపార్జించిన వారిని వదిలిపెట్టబోం. వ్యవస్థీకృత మాఫియా ఆటకట్టిస్తాం. యాంకరేజ్ పోర్టులో షిప్పింగ్ పనులను నిలుపుదల చేయాలని అధికారులను ఆదేశించాం. పోర్టు అధికారులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి రూ.15 లక్షల కోట్ల అప్పులు మిగిలాయి. రైతులకు రూ.1,600 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉండగా తొలిదఫా రూ.వెయ్యి కోట్లు చెల్లిస్తాం. నాలుగైదు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ అవుతాయి' అని వివరించారు. తనిఖీల సందర్భంగా కీలక సమాచారంపై దృష్టి సారించని పోర్టు అధికారుల తీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

## భద్రాచలం-ఏటూరు నాగారం 4 లైన్ హైవేకు ప్రతిపాదనలు చేశాం

భద్రాచలం-ఏటూరు నాగారం 4 వరుసల హైవేకు ప్రతిపాదనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తున్నందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరినట్లు చెప్పారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేకపోవడంతో రింగ్ రోడ్డు పక్కన పడిందన్నారు. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించిందన్నారు. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

## స్విపర్ సోమమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పంచాయతీ ఉద్యోగస్తులు

- సోమమ్మ కుటుంబానికి అండగా ఉంటాం ఎంపీఓ ఆంజనేయులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 28:** మఠంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నో ఏండ్లుగా పని చేసే స్వీపర్ సోమమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించినందున శుక్రవారం పెద్దకర్మ కావడంతో ఖర్చుల నిమిత్తం ఎంపీఓ ఆంజనేయులు మరియు మండల గ్రామ కార్యదర్శులు 15,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ తరపునుంచి 5,000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఆమె ఎన్నో ఏండ్లుగా కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తూ ఎంతోమంది అధికారులు,నాయకులు మారిన విధులు నిర్వహిస్తున్న అధికారుల యడల ఆమె కుటుంబ సభ్యులు లాగా మెలుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆఫీసులో అందరి మన్ననలు పొందిన వ్యక్తి సోమమ్మ అని ఆమె మరణం చాలా బాధాకరం అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆఫీస్ పరంగా వ్యక్తిగతంగా అండగా ఉంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలి.- జి ఎల్ బి కే ఎస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకు లను వేలం వేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జి ఎల్ బి కే ఎస్) డిమాండ్ చేస్తున్నట్లు జి ఎల్ బి కే ఎస్ జిల్లా నాయకులు బి ఎన్ కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు.
గత ప్రభుత్వ హయాంలో బిజెపి 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసి, కార్మిక వర్గానికి అన్యాయం చేకూర్చి మరోసారి ఎన్.డి.ఏ కూటమి పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి మొదటగా కార్మిక వర్గం మీదనే దాడి ప్రారంభించిందని అందులో భాగంగానే దేశ పెట్టుబడిదారులకు అవసరమైన విధంగా బొగ్గు బ్లాక్ లను వేలం వేయటం మూలంగా ప్రభుత్వ అను బంధంతో ఉన్న సింగరేణి సంస్థను క్రమంగా సంస్థ లక్ష్యం నుండి పక్కకు తప్పిస్తూ, దేశ సంపద అయిన బొగ్గును కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఇలా చేస్తున్నారని దీని ద్వారా సింగరేణి సంస్థకు గాని సింగరేణి కార్మికులకు గాని తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తక్షణమే బొగ్గు బ్లాక్లను వెలం వేయటాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వేలం ఆపకపోతే గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘంగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు లక్ష్మయ్య, వీరన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీవీ కాలనీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 12వ పుష్కర వార్షికోత్సవం.

- ఆలయంలో భక్తి శ్రద్ధలతో చండీయాగం మహా కుంభాభిషేకం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం. ....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**
పీ వి కాలనీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 12వ పుష్కర వార్షికోత్సవం పురస్కరించుకుని శనివారం ఆలయం లో చండీయాగం నిర్వహించారు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా చేపట్టారు, ఆలయ అర్చకులు రమేష్ అయ్యగారు నేతృత్వంలో ప్రచండ చండీయాగం రంగ రంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం 5 గంటలకు అమ్మవారికి సుప్రభాత సేవ అభిషేకములు 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహ వాచనం శ్రీ చక్రావణ నవదుర్గ దేవతల మరియు కుంభాభిషేకం కార్యక్రమంలో కూడా భక్తులు ప్రత్యేకించి దంపతులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు, కాలనీ మరియు సమీప గ్రామాలు చెందిన భక్తులు పెద్ద ఎత్తున శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు కూడా నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.
.

# జూలై 1 వ తారీఖున జరిగే భద్రాచలం ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయండి

- సీ పీ ఐ ఎం ఎల్ ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండా చరణ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 29,**చర్ల మండలంలోని పలు వలస ఆదివాసీల గ్రామాల ను సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ నాయకత్వం పర్యటించి సందర్శించారు. ఈ సందర్భంగా లెనిన్ కాలనీ గ్రామాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో మమేకమై జీవిస్తున్న మూల ఆదివాసీలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసలు గిరిజనులే కాదని వారినీ అవమానించింది ఈ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని ఇక్కడ భూమిపై వీరికి హక్కు లేదని పోడు పట్టాలు ఇవ్వమని, వారికి ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేయాల ని భవిష్యత్తులో ఎటువంటి సర్టిఫికెట్ ఇవ్వమని చెప్పింది దాని కారణంగా ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు సర్టిఫికెట్లు లేక విద్యార్థు లు చదువులకు దూరమయ్యారు ఎన్నికల్లో మూల ఆదివాసులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. చర్ల మండలం లో ఉన్న 24 వలసాదిస్తు గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించాలని అన్నారు ఏజెన్సీ గ్రామాల పోడు సాగు భూములు అన్నింటికీ పట్టాలిచ్చి సాగునీటి సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా వలసదివాసి గ్రామాలకు రక్షిత మంచినీరు విద్యుత్తు రహదారి సౌకర్యం విద్యా వైద్య సదుపాయం రేషన్ కార్డులు కుల సర్టిఫికెట్ ఇవ్వాలని అందుకు అవసరమైన నిధులు కేటాయించి కృషి చేయాలని అన్నారు వలస ఆదివాసీల పోడు భూములకు సర్వే చేసి పట్టాలి ఇవ్వాలని వారి గ్రామాలకు ఇండ్లకు గ్రామ పంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని అన్నారు వలసదివాసి ఎడల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష సూపరాదని వారి యెడల అటవీ అధికారుల దాడులు దౌర్జన్యాలు పోలీసు నిర్బంధాలు ఆపాలని వలసది వాసులకు ఇతర ఆదివాసి గిరిజనులకు అందినట్లే ప్రభుత్వ సబ్సిడీలు సౌకర్యాలు ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సమస్య పరిష్కారం కోసం జూలై ఒకటవ తారీఖున జరిగే ఐటిడిఏ భద్రాచలం ముట్టడి కార్యక్రమాన్ని ప్రతి మూలా ఆదివాసి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చెన్నం మోహన్ గ్రామస్తులు కన్నయ్య రమేష్ లక్ష్మయ్య రాజు భద్రయ్య నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## చౌదయ్య ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి

- కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండలం మొల చింతలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చౌదయ్య ఆరోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం హాస్పిటల్ కి వెళ్లి చౌదయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు రామచందర్ యాదవ్ , మాజీ జెడ్పిటీసీ జంబు లయ్య బీఆర్ఎస్ నాయకులు అన్వేష్ గౌడ్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ హుజూర్ శీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిలకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారము అందించాలి.



- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మరియు గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారము అందించడమే గాక విద్య మరియు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
శనివారం దమ్మపేట, అశ్వరావుపేట మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల భీముని గూడెం, మరియు అంకంపాలెం లోని గురుకుల కళాశాలను ఆయన సందర్శించారు. విద్యార్థినిల తో కలిసి ఆయన భోజనం చేసి, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థినీలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు ఇండ్లకు వెళ్లి తిరిగి పాఠశాలల్లో చేరిన విద్యార్థినిల పట్ల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, వార్డెన్లు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం మరియు స్థలం మార్పు వలన పిల్లల యొక్క ఆరోగ్యము లో మార్పులు సంభవిస్తాయని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థినిలకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్లు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పాఠశాల నిర్వహణ తీరు చాలా బాగుందని, ఇదేవిధంగా ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. అనంతరం విద్యార్థినీలకు బోధిస్తున్న పాఠాలను తరగతి గదులను ఆయన పరిశీలించారు. అనంతరం సబ్జెక్టు టీచర్లు విద్యార్థినిల చేత నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో ప్రశ్నలు వేయకుండా అసంపూర్తి ప్రశ్నలు వేస్తున్న సబ్జెక్టు టీచర్లపై ఆయన మండిపడుతూ ఇకముందు విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో ప్రశ్నలు వేసి జవాబు రాబట్టాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన తీరును ఆయన పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు బోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల గురుకుల పాఠశాలలో పనిచేసే హెచ్ఎం లు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు పనిచేసే సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని స్థానికత పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఏ టి డి ఓ చంద్రమోహన్, పాఠశాల హెచ్ఎం పద్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్, క్రీడల అధికారి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధి రిపోర్టర్ వివహ వెడుకల్లో పాల్గొన్న .ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా బృదం

**చేగుంట.జూన్ 29.( సీ కే న్యూస్ ) రిపోటర్.కొండి.శ్రీనివాస్.** చేగుంట ప్రజా ప్రతినిధి పత్రికా విలేఖరి మొహమ్మద్ మోజామిల్ . పెళ్లికి హాజరైన చేగుంట మండల్ ప్రింట్ %డ%ఎలక్ట్రానిక్ మీడియా బృందం సభ్యులు . ఈ కార్యక్రమంలో అన్నం ఆంజనేయులు , కొండి.శ్రీనివాస్..స్టాలిన్ నర్సింలు చికోడ్ మహేష్, అన్నం మహేష్, సి ప్రకాష్, సోమా వెంకట్, , శ్రీనివాస్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



## సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలి.

- ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలి.
- మణుగూరు ఏరియా ఈపి ఆపరేటర్ల ఆధ్వర్యంలో డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ కి వినతిపత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),జూన్ 29,** కొత్తగూడెం రీజియన్ స్థాయి లో మణుగూరు, కొత్తగూడెం సత్తుపల్లి, ఇల్లందు ఓ సి గనులలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి ఏ గ్రేడ్ , బి గ్రేడ్ ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలని, సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి శనివారం వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయి ఈ పీ ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి ఇప్పటికే ఏ గ్రేడ్, బి గ్రేడ్, ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తి అయినదని, పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యం లో సంబంధిత ఆపరేటర్లకు ఆర్డర్ కాపీ లు ఇవ్వడం లో జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ఎత్తివేశారు కనుక వెంటనే ప్రమోషన్ ఆర్డర్ కాపీలు పదోన్నతులు పొందిన ఆపరేటర్లకు అందజేసే విధంగా ఏరియా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు, అలాగే రీజియన్ స్థాయిలో డి గ్రేడ్ లో రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ఆపరేటర్లకు సీ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు కూడా యాజమాన్యం చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నామన్నారు, ప్రమోషన్స్ ఆలస్యం కావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని భవిష్యత్తులో పొందాల్సిన పదోన్నతుల పై కూడా వీటి ప్రభావం పడుతుందని ఉత్పత్తి ఉత్పాదకతల లో ప్రధాన పాత్ర పోషించే ఈపి ఆపరేటర్లకు న్యాయం చేసే విధంగా బ్యాక్ డేట్ ఇవ్వడంతో పాటు వాటి బకాయిలు కూడా చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు.

## అరూరు పాల సంఘం చైర్మన్ గా రెబ్బ సత్యనారాయణ ఎన్నిక.

చిట్టేడి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో పాల సంఘం ఎన్నికలు నిర్వహించినారు.
మాజీ ఎంపీపీ చిట్టేడు జనార్దన్ రెడ్డి సౌజన్యంతో. అధ్యక్షులుగా రెబ్బ సత్యనారాయణ ఎన్నిక కావడం జరిగింది. డైరెక్టర్లుగా బోగారం చంద్రయ్య. పి మురలీధర్ రెడ్డి .చాడ అందాలు. గొడ్డటి కిష్టయ్య .దోతి చంద్రమ్మ డైరెక్టర్లు మరియు ఈ కార్యక్రమంలో పాల సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఆ సంఘం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ సహకరించిన డైరెక్టర్లకు పాల సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మాట్లాడినారు.

# ఖమ్మంలో నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

- ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రిని ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం
- మధిర నియోజకవర్గంలోని చింతకానిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం బస
- మధిర నుంచి హైద్రాబాద్‌కు సోమవారం తిరుగు ప్రయాణం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మంలో జిల్లాలో పర్యటిస్తారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం 1.15గంటలకు చేరుకుంటారు. రూ. 30 కోట్లతో బోనకల్లు–అల్లపాడు–వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ. 285లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను–సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొంటారు. ఆతరువాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.



## జూలై 1 నాడు జరిగే నేషనల్ గోర్ బంజారా సమ్మేళనం ను విజయ వంతం చేయండి



**సికె న్యూస్ ప్రతినిధి:**%హానూూ% స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ సునిల్ నాయక్ ఈ రోజు స్థానికంగా రాంనగర్ లోని డిపో తండా %=జుజ% తండా లలో 1 జూలై హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో %హానూూ% వ్యయస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ గోర్ బంజారా సమ్మేళనం యొక్క కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యకమాన్ని ఉద్దేశించి %హానూూ% స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ సునిల్ నాయక్ మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్ లలో లంబాడి లు ఒక్కతాటి పై వచ్చి కాంగ్రెస్ కి గుంప గుత్త గా ఓట్లు వేసినరాని చెప్పినారు అందుకే జనరల్ స్థానాలు అయినా పాలకుర్తి, నర్సంపేట,వర్ధన్నపేట, హుస్నాబాద్,హుజుర్నగర్, జెడ్చర్ల, మిర్యాలగూడ, కల్వకుర్తి, పాలే రు, నర్సాపూర్,ఆలేరు, మునుగోడు, కామారెడ్డి, నారాయణఖేడ్, జాహిరాబాద్,మెదక్, పరిగి, తాండూర్, నిర్మల్, బాన్సువాడ, దాదాపుగా మన రిజర్వేషన్ 12 స్థానాలతో పాటు ఇతర 20 స్థానాలల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం జరిగింది అంటే మన లంబాడి లు ఎంత ఐక్యమాతంతో ఉన్నారో నిరూపించు కోవడం జరిగింది భారతదేశం లోని అన్ని రాష్టాల లంబాడిలు ఈ ప్రోగ్రాం లో పాల్గొంటున్నారు లంబాడి లా ఐక్యత చాటుతూ రాజ్యాంగం లో 8 షెడ్యూల్ లో గోర్ బోలి బాషాను ప్రవేశ పెట్టె తీర్మాణానికి తెలంగాణ నుంచే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుతున్నారు కాబట్టి మన చీఫ్ మినిస్టర్ గారు శ్రీ ఏనుమల రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిధి గా 1 జులై అంటే ఎల్లుండి రవీంద్ర భారతి కి ముఖ్య అతిధి గా విచ్చేస్తున్నారు సీఎం గారితో పాటు 8 గురు పార్లమెంట్ సభ్యులు మన తెలంగాణ మంత్రులు తో పాటు గిరిజన %మీూూ% లు అందరు వస్తున్నారు కాబట్టి ఈ బంజారా సమ్మేళనం నీ విజయ వంతం చేయాలనీ పిలుపు నిచ్చినారు మన ముఖ్య మైన డిమాండ్ గోర్ బోలి భాషను రాజ్యాంగం లోని 8 షెడ్యూల్ లో చేర్చాలని మన ప్రియతమా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు చెప్పుతున్నాము ఈ కార్యక్రమం లో %హానూూ% యూత్ ప్రెసిడెంట్ భానోత్ ప్రవీణ్ నాయక్ %హానూూ% రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ రమేష్ నాయక్ జిల్లా ఆధ్యాక్షులు శ్రీను నాయక్ మహేష్,రవి,కాస్నా, గంగు, రూప, నీరజ, కాంతి, నాగు, తో పాటు తండా వాసులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన సిసిఎల్ఏ కమిషన్






**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేసింది ఏమీ లేక.. మతం పేరుతో కాలయాపన...




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**గత పది సంవత్సరాల కాలంలో మానవుల ఆత్మస్థైర్యం దెబ్బ తీసి, దేశ ప్రజలు కోసం చేసింది ఏమీ లేక మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మోడీ కాలయాపన చేస్తున్నాడు అని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి ఆరోపించారు. సీపీఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరుగుతున్న రెండు రోజులు రాజకీయ శిక్షణా తరగతులు సందర్భంగా శనివారం జరిగిన బీజేపీ మతోన్మాదం అనే క్లాస్ ను రవి బోధించారు.తరతరాలుగా భారత్ దేశంలో అన్ని కులాలు, మతాలు, ఆచారాలు దేశ ప్రజలు ఎంతో ఐక్యంగా జరుపుకున్నారు అని, కానీ గత పది సంవత్సరాల కాలంలో మతాలు మధ్య బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ చిచ్చు పెట్టి ఆ మంటల పోదలో చలి కాచుకుంటూ ఓట్లు దండుకుంటున్నారు అని విమర్శించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను ప్రయివేటుకరణ చేసి దేశాన్ని ఆర్థికంగా దివాళా తీసే విధంగా ముమ్మరంగా ప్రయత్నాలు మోడీ చేస్తున్నారు అని, దేశంలో అసంత్రుప్తి రాకుండా మతాలు మధ్య అగ్గి రాజుకునే విధంగా తన రాజకీయ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది అని ఆరోపించారు. రామాలయం పేరుతో రాజకీయాలు చేసి చివరకు నూతన అయోధ్య రామాలయం నిర్మాణంలో కూడా వందల కోట్లు అవినీతి, నాసిరకం పనులకు పాల్పడ్డారు అని విమర్శించారు. రాబోయే కాలంలో బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనలో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని మోడీ విధానాలను ప్రజల ముందు ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గోబెల్స్ను మించిన మోడీ




- రాజకీయ తటస్థత మోసానికి నాంది
- ప్రజలు ప్రతిపక్షం కాకుండా పాలన
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మోడీ అబద్దాలు చెప్పడంలో గోబెల్స్ను మించిపోయాడని భారతదేశ చరిత్రలో ఏ ప్రధాని చెప్పనన్ని అబద్దాలు చెప్పి ఆయన రికార్డును సొంతం చేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. అతి తక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధాన మంత్రిగా కూడా ఆయన అపకీర్తిని మూటకట్టుకున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ మోడీ గ్యారెంటీ కాదని ఆయన మాటల్లో వాస్తవికత లేకపోవడం వల్లే బిజెపి 805 స్థానాల నుండి 240 స్థానాలకు పడిపోయి చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా –అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు బీహార్ నితీష్ కుమార్ ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు పై ఆధారపడి పాలన సాగించాల్సి వచ్చిందన్నారు. రూ.16 లక్షల కోట్లు ఎగవేతకు మోడీ విధానాలే కారణమని ఎగవేత దారుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా గుజరాతీయులేనని గతంలో రూ.2.50 లక్షల కోట్లు –ఎగవేతకు గురైతే మోడీ పదేళ్ల కాలంలో రూ.16 లక్షల కోట్లకు ఎగవేత సొమ్ము చేరిందని నారాయణ తెలిపారు. సెక్యూలరిజాన్ని, మతాన్ని వదలకుండా –విమర్శించిన మోడీకి ఆశించిన ఫలితం దక్కలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బలమైన ప్రతిపక్షం కలిగిన ప్రభుత్వం ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని ఇప్పుడు దానిని సవరించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. బిజెపి సవరించిన కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదని నారాయణ హెచ్చరించారు. రాజకీయ పార్టీలు తటస్థ వైఖరిని అవలంభిస్తున్నాయని ఇది సరైంది కాదని తటస్థ వైఖరి ఎవరినో ఒకరిని మోసం చేయడానికేనని నారాయణ తెలిపారు. స్పష్టమైన వైఖరిని అవలంభించిన రాజకీయ పార్టీలకు ప్రజలు పట్టం కట్టారని దోబుచులాడిన వారిని ఓడించారన్నారు. బిజెపికి మద్దతు అంటూనే స్వతంత్రతను ప్రకటించిన వైసిపిని ఓడించారని గెలిచిన చంద్రబాబుది బిజెపి –విషయంలో సరైన వైఖరి కాదన్నారు. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ మధ్యనే ప్రధాన పోటీ నెలకొందని బిజెపికి వ్యతిరేకంగా నిలబడే కమ్యూనిస్టులను ఓడించాలని కాంగ్రెస్ చూడటం సరైంది కాదన్నారు. తెలంగాణాలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్లో చేర్చుకోవడం పై నారాయణ స్పందిస్తూ ప్రజాప్రతినిధులను చేర్చుకున్నంత మాత్రాన విపక్షం లేకుండాపోదని ప్రజలే విపక్షమవుతారన్న వాస్తవాన్ని చరిత్ర చెబుతుందన్నారు. కేసిఆర్, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వారు విపక్ష సభ్యులను చేర్చుకుంటే ప్రతిపక్షం ఉండదని భావించారని కాని ప్రజలే విపక్షమై పనిచేసి విపక్షాలను గెలిపించారని ఆయన తెలిపారు. కేసిఆర్ పాలనలో ప్రతిపక్ష సభ్యులే లేకపోయినా ప్రజలు గెలిపించలేదా అని నారాయణ ప్రశ్నించారు. ఏ పార్టీ నుంచి గెలిచారో వారు పార్టీ మారే ముందు పదవికి –రాజీనామా చేయాలని చేసిన తర్వాతే రాజకీయ మార్పు జరగాలని నారాయణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పనులే కాంగ్రెస్ చేస్తుందని ఇది బిజెపికి పరోక్షంగా –ఊతమిచ్చినట్లేనని నారాయణ తెలిపారు. బిజెపి నాలుగు నుంచి ఎనిమిది సీట్లు గెలవడం పై కాంగ్రెస్ ఆలోచన చేయాలని బిజెపి బలపడడానికి ఎట్టి పరిస్థితుల్లో "అవకాశం ఇవ్వరాదని నారాయణ తెలిపారు. రాష్ట్ర సమితి సమావేశాల్లో పార్టీ కార్యక్రమాలను చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించుకుంటామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి –వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె సాబీర్పాషా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమావళి ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది.

- డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో. డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. గత 20 సంవత్సరాల నుండి పాల సంఘం చైర్మన్లను డైరెక్టర్లను ఏకపక్షంగా నిర్ణయించడం జరిగేదని. మొన్న పాల సంఘం ఎన్నికలు సభ్యులకు తెలియకుండా. కొందరు నాయకులు ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశం చేసినారని .దానిని మేము అడ్డుకున్నామని. నా తరఫున ఇద్దరు నూతనంగా డైరెక్టర్లు కొత్తగా ఎన్నికైనారు వారు బుర్ర శ్రీశైలం రెబ్బ చిన్న సత్యనారాయణ. మరియు వారిద్దరితోపాటు 14 మంది డైరెక్టర్లు నా పక్షాన ఉన్నారని ఏది ఏమైనా. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే అందరికీ బాగుంటుందని మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ . సుక్క ముత్యాలు బాలరాజు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల సంఘం సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విజయవంతంగా క్లాసులు ప్రారంభం విస్తృతంగా కొత్త చట్టాలపై అవగాహన అవసరం .

ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ జిల్లాప్రధానన్యాయమూర్తిఫ జయరాజు

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29.** భువనగిరి కోర్టులో ఈరోజు ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే జయరాజు ప్రారంభించడం జరిగింది అనంతరం ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని చట్టాల పట్ల నిరంతరం అవగాహన చేసుకోవడం అవసరమని పెంచుకోవాలని ఆయన అన్నారు కొత్త చట్టాలలో కొన్ని చేరుకు మార్కులు అవసరమని ఆ విధమైన దిశగా ప్రభుత్వం ఆలస్యం చేయాలని వారు అన్నారు క్లాసులు హాజరైన సభ్యులందరికీ మూడు కొత్త చట్టాల బుక్కును రాపోలు భాస్కర్ తల్లి స్మారకార్థం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరినాథ్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి నాగారం అంజయ్య, రాపోలు భాస్కర్,ఆలేరు ప్రెసిడెంట్ జూకంటి రవీందర్ ,ఎండి రహీం, శ్రీకాంత్, గోదా వెంకటేశ్వర్లు,బార్ ఉపాధ్యక్షులు కలకుంట్ల జయ కృష్ణ, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, పాల్వంచ జగతయ్య ,తడక మోహన్, బోల్లపెల్లి కుమార్ చింతల విజయభాస్కర్ రెడ్డి,ఎండి నిహాల్, బొట్టు వెంకటేశం, మేడబోయిన దాసు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు




## మెదక్ జిల్లా డిపిఓ యాదయ్యను సన్మానించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**చేగుంట జూన్ 29 ( సీకే న్యూస్) రిపోర్టర్ కొండి. శ్రీనివాస్:**మెదక్ జిల్లా చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ నేడు మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీడీవో చిన్న రెడ్డి, విజయ్ కుమార్, శ్రీశైలం, రాజా గౌడ్, లింగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రామానంద తీర్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● డాక్టర్ ఎన్. విహారి కృష్ణ శిక్షణా అధికారి.



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సంస్థ అందిస్తున్న సాంకేతిక శిక్షణా పరిజ్ఞానాన్ని,నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రామానంద తీర్థ ట్రేనింగ్ అధికారి డాక్టర్ ఎన్ విహారి కృష్ణ కోరారు.శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లా లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో స్వామి రామానంద తీర్థ సంస్థలో 15 రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు జులై 08 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. సుమారు 6 మాసాల పాటు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ మరియు భోజన వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ ముగిసిన వెంటనే ప్లేస్మెంట్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులు రూపాయలు 12 వేల నుండి 18 వేల వరకు వేతనం పొందవచ్చని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వ ధీన్ దయాల్ ఉద్యోగ్ కౌన్సిల్ యోజన మరియు మేథా చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలు పొందిన యువతీ యువకులు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవాలని ఆయన సూచించారు. సాయి యాదాద్రి సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతీ యువకులను చైతన్యం చేసి, రామానంద తీర్థ ఆద్వర్యంలో ఇస్తున్న ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ పరిజ్ఞానాన్ని విస్తృత పరుస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేష్, రామానంద తీర్థ మీడియా ఇంచార్జీ వై.ఎస్ చక్రవర్తి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, యాదాద్రి సేవాశ్రమం డైరెక్టర్లు లింగం, రాజశేఖర్ పాల్గొన్నారు.

# వివేకానంద సంఘం ఆధ్వర్యంలో బీర్ల చేతుల మీదుగా నోటు పుస్తకాల పంపిణీ.....

● బల్లయాదేశ్ బృందం సేవలను అభినందించిన ప్రభుత్వ విప్...



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 29 :** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వివేకానంద యువజన సంఘం సేవలు కొనియాడుతూ సంఘం అధ్యక్షులు బల్లయాదేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటపర్తి మాధవ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్,ఉపాధ్యక్షులు బింగి రాజు, బింగి రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలె మహేందర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, సిలువేరు బాలరాజు, బొంత సుధాకర్,గోలి కిరణ్ కటకం ప్రశాంత్,కటకం గణేష్, సామల భాస్కర్,కలకుంట్ల సంపత్,కటకం శివకుమార్ తదితరులున్నారు.

# ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి లెనిన్ ఇజం తోనే సాధ్యం...




**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 29,**ఆలేరు డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి ఈ సందర్భంగా ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి లెనిన్ ఇజం తోనే సాధ్యం, కార్మికులకు పేద ప్రజలకు సమాన హక్కులు దక్కాలంటే లేని నిజం తోనే సాధ్యమని వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ అన్నారు, లెనిన్ జీవిత చరిత్ర అనే అంశంపై ఎన్ వేణుగోపాల్ వీక్షణం పత్రిక ఎడిటర్ వివరించారు కామ్రేడ్ లెనిన్ తాను కార్మికుల కోసం కార్మిక హక్కుల కోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు, రేషన్ సోషలిస్ట్ డెమోక్రటిక్ లేబర్ పార్టీని నడిపిస్తూ విప్లవం విజయవంతం అయ్యేవరకు తాను ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని మహత్తర పోరాటం నిర్వహించారని అన్నారు బోల్షిక్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాతంత్ర విప్లవంలో అనుసరించవలసిన వ్యూహం ఎత్తుగడలను అంచనా వేయడంలో దిట్ట అన్నారు శ్రామిక వర్గాన్ని సంఘటితం చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించి అంతిమంగా సాయుధ పోరాటం ద్వారా రాజ్యాధికారాన్ని సాధించాలని మైనార్టీలో ఉన్నప్పటికీ మెజార్టీ సాధించేవరకు తాను ఏసిన ఎత్తులు నేటి ప్రపంచ స్థితిగతులను మార్చేందుకు దోహదం చేస్తాయని అన్నారు ఐక్యత ఘర్షణ వైరుధ్యంలో గజతార్కిక పరిస్థితిని బట్టి మెదులుకోవాలని సూచించిన గొప్ప తాత్వికవేత్త అన్నారు 1819 ఏప్రిల్ 22న జన్మించిన లెనిన్ తాను సైబీరియాలో అనుభవించిన శిక్ష తాను రష్యా విప్లవాన్ని విజయవంతం చేయడానికి ఎంతగానో దోదపడిందని అన్నారు నేడు ప్రపంచ దేశాలు ప్రపంచ యుద్ధాలు చేస్తున్న తీరు ప్రజలకు ప్రజలకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని అవి పాలకులకు పాలకులకు మధ్యనే వైరుధ్యాలని ఆనాడే చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త అన్నారు కావున లెనిన్ జీవితం ప్రపంచం ప్రజలకు మార్గదర్శకమని కొనియాడారు నేడు సామ్రాజవాదం పెచ్చురెళుతున్న వేళ దేశాలకు దేశాలకు మధ్య ఆంతరంగిక ఘర్షణలు జరుగుతున్నాయి అవి మానవాళికి పెనుముప్పు అన్నారు మనిషిని మనిషి గౌరవించుకునే శ్రమ శక్తికి విలువ కావాలని అన్నారు
ఈ శిక్షణ తరగతుల్లో అధ్యక్ష వర్గంగా గౌని ఐలయ్య జి అనురాధ వ్యవహరించారు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మామిడాల బిక్షపతి, నాయకులు జె సీతారామయ్య, జడ సత్యనారాయణ, గిరి, మామిడాల సోమయ్య, కళ్లెపు అడవయ్య, గడం నాగరాజ్, ఇక్కిరి సహదేవ్, సర్పంచ్ సమరసింహారెడ్డి, మామిడాల ప్రవీణ్, ఏం సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, నేరేడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అబార్షన్ కు ప్రోత్సహించిన కారణంతో నాగేంద్ర హాస్పిటల్ ను చీజ్ చేసిన డిఎంహెచ్వో కోటాచలం

● వివరాలు రేపటి న్యూస్ పత్రికలో

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 29:** చివ్వెంల మండలం ఎంజి నగర్ తండా కు చెందిన సుహాసిని వయసు (25) సంవత్సరాలు అట్టి విషయంలో నాగేందర్ ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ అయి ఉండి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా అబార్షన్కు ప్రోత్సహించిన కారణంతో నాగేంద్ర హాస్పిటల్స్ సీజ్ చేయడం జరిగిందని బాధ్యులైన అట్టివారిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయనీ డిఎంహెచ్వో కోటాచలం మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.




# నిరుపేద కుటుంబానికి 'కొండంత అండ'.



● ఎస్సై మధు చేతుల మీదుగా వితరణ
● మరోసారి దాతృత్వం చాటిన చేతన మీ సేవ 'రంజిత్'

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**భద్రాచలంలోని సుభాష్ నగర్ కాలనీకు చెందిన ఓ నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలిచాడు చేతనా మీ సేవా నిర్వాహకులు రంజిత్ నాయక్. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సుభాష్ నగర్ కాలనీకు చెందిన బానోత్ సుభద్రకు భర్త మరణించగా, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు రాకేష్ చదువును మానివేయగా, కుమార్తె చిట్టి మానసిక వికరాంగురా లు. కాగా సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నుపూసకు దెబ్బ తినటంతో ఇంటికే పరిమితమయింది. తినటానికి కనీసం తిండి లేక ఇల్లు గడవని స్థితిలో ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతుంది. సహాయాని కై పట్టణంలోని చేతన మీ సేవా నిర్వాహకులు రంజిత్ నాయక్‌ను స్థానిక బీఆర్ఎస్ నాయకురాలు సీతామహలక్ష్మీతో సుభద్ర ఆశ్రయించి కన్నీళ్లు పెట్టుకొని గోడును వెళ్లబోసుకుంది. చలించిన రంజిత్ నాయక్ వెంటనే బియ్యం, నిత్యవసర సామాగ్రి, సరిపడ కూరగాయలు, ముగ్గురు పిల్లలకు తొమ్మిది జతల బట్టలను తీసుకొని ట్రాఫిక్ ఎస్సై మధు చేతుల మీదుగా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇప్పించారు. అదేవిధంగా రాకేష్ చదువు మానేశాడని తెలియటంతో వెంటనే ఆ విద్యార్థికి కావాల్సిన నోట్ బుక్స్, యూనిఫాంలను ఇచ్చి ప్రభుత్వ హైస్కూల్‌కు స్వయంగా తీసుకొని వెళ్లి తిరిగి పాఠశాలలో చేర్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ... నిరుపేద మహిళ ఆర్థిక ఇబ్బందులతో ఉండటం తనను కలిచివేసిందని అన్నారు.ఇటువంటి కుటుంబానికి అండగా నిలిచిన రంజిత్ అభినందనీయుడని కొనియాడారు. ఈ కుటుంబానికి తగిన సహాయం చేసేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ మాన్‌సింగ్ ఆర్థిక సాయంను అందచేశారు. ఈ కార్యక్రమంలో మధర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు కొప్పుల మురళీ, ఎస్ కే షరీప్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల వాళ్ళను రాజకీయంగా ఎదగనివ్వని తెలంగాణ రెడ్లు, బీసీ పద్మశాలి సెల్ కార్యవర్గ సభ్యులు పాశికంటి సంతోష్...



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 29,**బడుగు, బలహీన వర్గాల వాళ్ళను రాజకీయంగా ఎదగనివ్వని తెలంగాణ రెడ్లు అని తెలంగాణ రాష్ట్ర బీసీ పద్మశాలి సెల్ కార్యవర్గ సభ్యులు పాశికంటి సంతోష్ తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు. తెలంగాణలో రెడ్డిలు తప్పితే వేరే వాళ్ళు లేరా ఒకసారి గమనించండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, టి జి పి ఎస్ సి చైర్మన్‌గా మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుగా వేం నరేందర్ రెడ్డి, మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సెక్రటరీ, చంద్రశేఖర్ రెడ్డి, సీఎం, ఓ ఎస్ డి, అజిత్ రెడ్డి, సి పి ఆర్ ఓ అయోధ్య రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, హైద్రాబాద్ సి పి శ్రీనివాస్ రెడ్డి, సి ఎం పెర్సనల్ పిఏ, జైపాల్ రెడ్డి, సి ఎం సి యస్ ఓ చక్రవర్తి రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి, ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ గా చిన్నారెడ్డి, టి సాట్ సి ఇ ఓ గా బొందనపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ – శ్రీనివాస్ రెడ్డి, టూరిజం డిపార్ట్మెంట్ కార్పొరేషన్ పటేల్ రమేష్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – అన్వేష్ రెడ్డి, టి జి ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ జంగా రాఘవరెడ్డి, టి జి కోఆరేటివ్ యూనియన్ మానల మోహన్ రెడ్డి, టి జి అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ – చల్లా నరసింహ రెడ్డి, టి జి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, టి జి రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టి జి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఏ ప్రకాష్ రెడ్డి, టి జి ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గిరిధర్ రెడ్డి, టి జి ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మలా జగ్గారెడ్డి, టి జి శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కె నరేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ – వెంకట్రామి రెడ్డి, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా ఎ. రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సభ్యునిగా పి. ప్రదీప్ కుమార్ రెడ్డి లు పోతే కొన్ని వందల సంఖ్యలో రెడ్ల పెత్తనం చాలా ఉన్నది అందుకే మనం ఇలాంటి విషయాలు దృష్టిలో పెట్టుకొని బడుగు బలహీన వర్గాల వాళ్ళము రాజకీయంలో ఎదుగుతుంటే మాత్రం మనవాళ్లే మన మీదికి మోచేతి నీళు ,,... కొంతమంది అగ్రవర్ణాల కింద, మోచేతుల కింద పనిచేసే కొంతమంది మన బడుగు బలహీన లీడర్లే, కార్యకర్తలే మన మీద నిందలు వేస్తారు, బురద చల్లుతారు, బట్ట కాల్చి మీదేస్తారు, ఏది ఏమైనా మన బడుగు బలహీన వర్గాలనుంచి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల నుంచి మంచి తెలివితేటలున్న నాయకులను గెలిపించుకుందామని ఏ ఒక్క మహానుభావుడు ఆలోచించడు, చివరగా ఎవరో ఒకరు నాలాంటి వాళ్ళు నిజాలు చెప్పిన నమ్మరు, ఆలోచించండి బడుగు బలహీన వర్గాలవారు ఎవరిని గెలిపిస్తున్నాం ఎవరు గెలుస్తున్నారు అని పాశికంటి సంతోష్ తన ఆవేదన వ్యక్తం చేశాడు.

# నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.

● విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు.
● శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
● నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరోజు పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీ కానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు.

● సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దార్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ లు మధు, దామోదర రావు, తహసీల్దార్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన గ్రామాలలో 98 ఆరోగ్య వైద్య శిబిరాలు.

● నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రధానంగా వయోవృద్ధులు, వికలాంగులకు సహాయం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కె. మదన్ మోహన్, రాష్ట్ర ప్రోగ్రాం ఇంచార్జి స్వర్ణలత వారి నిర్దేశంతో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ద్వారా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తెలియచేశారు శనివారం చర్ల మండలం లోని కొత్తగట్ల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి 90 మందికి మందులు పంపిణి చేసినారు. మరియు అదేగ్రామంలో 10 కుటుంబాలకు టార్పలిన్స్ ను వారి గుడేశాల పైకప్పు కప్పుట కొరకు టార్పలిన్ అందజేశారు. ఇప్పటి వరకు నీర్వహించిన వైద్య శిబిరాలలో 6350 మందికి వైద్య సహాయం అందించి మరియు మందులు పంపిణి చేసినారు. గర్భిణీ సీలకు తలసీమియా సికెల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. డయాబెటిక్, హైపర్ టెన్షన్ వ్యాధుల సర్వే నిర్వహించగా, 280 మందికి షుగర్, 310 మందికిహైపర్ టెన్షన్ తో బాధపడుతున్నట్లుగా తెలిసినది . దాదాపుగ 6% గా పట్టణ ప్రాతం కంటే తక్కువ నమోదు అయినది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలైన చర్ల, పర్ణశాల, నర్సాపురం, దుమ్ముగూడెం, దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నేటివరకు 98ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎస్ ఎల్ కొంతారావు, డాక్టర్ వి కామేశ్వర్రావు, వై సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, సందీప్, డాక్టర్ చంద్ర ప్రసాద్, డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ పుల్ల రెడ్డి, డాక్టర్ దివ్య నయన్, డాక్టర్ రేణుక రెడ్డి, పోడియం మొరలి సర్పంచ్ ,హెల్త్ అసిస్టెంట్ తురం వేణు ఆయా సరమ్మ, రాజ్య లక్ష్మి ఏఎన్ఎంరవి, అది, మారుతీ నర్సింగ్ కాలేజీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,**ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం 2710 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి మర్చి చివరి వరకు రూ.1400.24 కోట్లు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. హెచ్ డి ఫ్ సి బ్యాంక్ , ఐసిఐసిఐ తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాల లో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణ ప్రాంతాలలో వున్న స్వశక్తి సంఘాలు వున్న ఎన్ పీ.ఏ రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, మరియు రాయితీల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలకు ఆదాయం చేకూర్చాలని కలెక్టర్ తెలిపారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో వారి అభివృద్ధి కొరకు కూరగాయల సాగు, నర్సరీలు, కోల్డ్ స్టోరేజ్ మరియు వ్యవసాయం సులువుగా చేసుకునేందుకు వీలుగా ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లకు అవసరమైన రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాల ని బ్యాంకర్లకు కలెక్టర్ తెలిపారు. డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ మరియు బ్యాంకర్లు దీనిపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నాబార్డ్ కు సంబంధించిన జిల్లా 2024-25 రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు . ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన , లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి ,జిల్లా సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్య నారాయణ, ఏ డి ఏ రవి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి వో పృద్వి, సుజిత్ కుమార్ డిడిఎం నాబార్డ్, వివిధ బ్యాంకు మేనేజర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగి భార్య పై ఆడపడుచులు అరాచకం.

- భర్త అక్రమ సంబంధాన్ని ప్రోత్సహిస్తున్న ఆడపడుచులు..
- భర్త ముందే చిత్రహింసలకు గురి చేస్తున్న ఆడపడుచులు పట్టించుకోని భర్త...
- భార్యా పిల్లలు ఏం చేయాలో అర్థం కాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఇంటి మీదికి వచ్చి కొట్టిన ఆడపడుచులు ఆడపడుచు కుమారాడు..
- ఏం చేయాలో అర్థం కాక మీడియాను పోలీసు వారిని ఆశ్రయించిన గుగులోత్ దేవిశ్రీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 29,** మణుగూరు మండలం పివి కాలనీ ఏరియాలో నివాసం ఉంటున్న గుగులోత్ దేవిశ్రీ అనే మహిళ గుగులోతు నగేష్ అనే వ్యక్తి నీ 2012లో వివాహం చేసుకోవడం జరిగినది సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడు 2012లో వివాహం జరిగిన తర్వాత 2013లో గుగులోతు నగేష్ కి ఉద్యోగం రావడం జరిగినదని తెలుస్తుంది. ఉద్యోగరీత్యా కుటుంబంతో మణుగూరు లో నివాసం ఉంటున్నమ మణుగూరు పీవీ కాలనీకి వచ్చిన తరువాత కొన్ని రోజులు తనతో బాగానే ఉన్నా నగేష్ గత కొంతకాలంగా దేవిశ్రీ ని అతని పిల్లల్ని ఒక రకమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీడియా ముందుకు వచ్చిన దేవిశ్రీ దేవిశ్రీ చెప్పిన వివరాల ప్రకారం మణుగూరు ఓసి టు లో ఉద్యోగం నిర్వహిస్తున్న గుగులోతు నాగేష్ అనే వ్యక్తి తన దగ్గర పని చేస్తున్న ఒక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని దేవిశ్రీ ని తన పిల్లల్ని విచ్చలివిడిగా బూతులు మాట్లాడుతూ కొడుతున్నాడని తెలియజేశారు. ఆ అక్రమ సంబంధాన్ని గురించి నాకు తెలిసి నేను ప్రశ్నించగా నన్ను విపరీతంగా కొట్టడం జరిగినది అని తెలిపారు. అలా కొట్టిన సందర్భంలో నేను పేదరికం నుంచి వచ్చిన అమ్మాయిని కావడం వల్ల ఈరోజు కాకపోతే రేపైనా మారతాడనే ఆలోచనతో ఎన్ని రోజులు నెట్టుకుంటూ పిల్లల ముఖం చూసి వస్తున్నాను. ఇది ఇలా ఉండగా ఒక మూడు నెలల క్రితం నా ఆడపడుచులు అయినటువంటి. వాంకుడోత్ సుజాత వాంకుడోత్ స్వాతి జర్పలా లక్ష్మి కి నేను తెలియజేయగా నీకు మా అన్నకు విడాకులు ఇప్పించి ఇప్పుడు మా అన్న అక్రమ సంబంధం పెట్టుకున్న ఆవిడను ఇంట్లోకి తీసుకొచ్చి పెట్టుకుంటాము నీ దిక్కున చోట వెళ్లి చెప్పుకో అని చెప్పగా నా కుటుంబం ఎక్కడ పాడైపోతుందో అని పోలీసు వారిని గత 20 రోజుల క్రితం సంప్రదించడం జరిగినది అని తెలపడం జరిగినది. నేను పోలీసు వారికి ఫిర్యాదు చేసిన తరువాత పోలీసు వారు వాళ్ళని పిలిపించి నిజ నిజాలు తెలుసుకోవాలని ఆలోచనతో వాళ్లకు ఫోన్ చేసి పిలిపించగా వాళ్లు ఈరోజు నేను ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో నా ఆడపడుచులో ఒకరు అయినటువంటి జరపల లక్ష్మి ఆమె కుమారుడు కుమార్ అనే వ్యక్తి ఇంట్లో నేను ఒంటరి ఉన్న సమయంలో నా ఇంటి మీదకు వచ్చి నన్ను విపరీతంగా కొట్టడం జరిగినది దీని విషయమై నేను పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా పోలీస్ స్టేషన్ ముందు నన్ను పట్టుకొని మళ్లీ రోడ్డుపై కొట్టడం జరిగినది. ఇంత జరుగుతున్న నా భర్త పట్టించుకోకుండా ఆడపడుచులకే వత్తాసు పలుకుతూ నాకు అన్యాయం చేయాలని చూస్తున్నారు అని తన బాధను వ్యక్తం చేస్తుంది. తన కుమార్తె ముందే దేవిశ్రీని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ తన కుమార్తెను సైతం ఇబ్బంది పెడుతున్న గుగులోతు నగేష్ ని కఠినంగా శిక్షించాలని కోరుకుంటుంది దేవిశ్రీ. ఈ విషయమై పోలీసులను మీడియాను మనకు న్యాయం చెయ్యాలని కోరుకుంటుంది.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

భక్తులకు అన్నదానం చేసిన జైకిషన్ జవార్, సుశీల దంపతులు





**సీ కే న్యూస్ :**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన పలబట్ల పాండురంగం, వెంకటమణి దంపతులు తమ 55వ పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి 2500 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్, అర్చకులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ కు చెందిన జైకిషన్ జవార్, సుశీల దంపతులు వారి 50వ పెళ్లిరోజు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన జైకిషన్ జవార్, సుశీల దంపతులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పట్టణానికి చెందిన దర్శన్ 1000, హరిహరన్ కుమార్ 1000, రఘునందన్ రెడ్డి 500, మల్లారెడ్డి 500, సి.నర్సింలు 500 దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింలు, అన్నారం రఘు గౌడ్, ఆశన్న గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రవీందర్ యాదవ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్ నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ జి. వేంకటేశ్వర రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి తమ అధికారిక పర్యటనలో భాగంగా శనివారం మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి పికేఓసి-2 వ్యూ పాయింట్ ను సందర్శించి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, యంత్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి పికేఓసి 24 అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ మణుగూరు ఏరియా 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను చేరుకునేందుకు రోజు వారిగా లక్ష్యాలను సాధించాలి. పని గంటలు పూర్తిగా సద్వినియోగ పర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగా వినియోగించుకుంటూ బొగ్గు ఉత్పత్తి మరియు ఓబి వెలికితీత మరియు బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలి.తద్వారా ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతో పాటు కంపెనీ వార్షిక లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి తోడ్పడేలా మణుగూరు ఏరియా ఉద్యోగులు, సుపర్వైజర్లు, అధికారులు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి. వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీటిని డిపార్ట్మెంటల్ మరియు ఔట్ సోర్సింగ్ ద్వారా బయటకు పంపీ ముందస్తు చర్యలు చేబట్టి సరిపడా మోటార్లు కండిషన్లో ఉండేలా సంబంధిత బాధ్యులు పర్యవేక్షిస్తుండాలని డైరెక్టర్ ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్ జి వేంకటేశ్వర రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పికేఓసి రాంబాబు , డిజిఎం (ఐఈ) వెంకట్ రావు , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న అనాధకు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం.

● 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు అందజేత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామానికి చెందిన నా అనేవారు ఎవరూ లేక నిలువ నీడ లేక నిస్సహాయ స్థితిలో ఉన్న అనాధ గణప. సత్యం కు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
50 కేజీల బియ్యం, మంచి నూనె , ఉల్లిపాయలు , టమాటాలు , పచ్చిమిర్చి , కందిపప్పు , పంచదార నిత్యవసర వస్తువులను మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి చేతుల మీదుగా సత్యం కు అందజేసే అండగా నిలిచారు.ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ ఆదుకునే వారు లేక, అర్ధ ఆకలితో అలమటిస్తూ,, నిలువ నీడ లేక జీవనం సాగిస్తున్న గనప.సత్యం యొక్క నిస్సహాయ పరిస్థితికి చలించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్టు వెంటనే స్పందించి మా ట్రస్ట్ సభ్యులు కొలపూడి.వినోద్ బాబు,కొల్లపూడి అమృత వరుణ్ బాబు, రమేష్ , ట్రస్ట్ సభ్యులందరి సహకారంతో మా వంతు సహాయం అందించమని తెలిపారు. అడగగానే స్పందించి ముందుకు వచ్చి సహకారం అందించిన ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దాతలు ముందుకు వచ్చి నిస్సహాయ స్థితిలో ఉన్న సత్యం ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. భద్రాచలం నుండి వచ్చి బియ్యం, నిత్యవసర వస్తువులు సత్యం కు అందించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చైతన్య , సాయి కుమార్, బాలరాజు, సర్వేశ్,నాగరాజు, తెల్లం. కృష్ణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్షా సమావేశం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,పోలీస్ అధికారులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని మీటింగ్ హాల్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నుండి 2020 వరకు పెండింగ్ లో ఉన్న కేసుల వారంట్లు త్వరితగతిన అమలు పరచాలని లేనిచో జామీను దారులకు నోటీసులు ఇచ్చి పిలిపించాలని ఆదేశించారు. త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీ ఎస్టీ కోర్టు రాబోతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగా మెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి న్యాయమూర్తులు బత్తుల రామారావు, కె.సాయి శ్రీ, వి.శివ నాయక్, డి.సి.ఆర్.బి.డిఎస్పీలు ఎన్. మల్లయ్య స్వామి,అర్ సతీష్ కుమార్, పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ వెలగల నాగిరెడ్డి, రావి విజయ కుమార్, పి.వి.డి. లక్ష్మి, ఏపీపీలు ఎన్. లావణ్య, విశ్వశాంతి, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ కరంచంద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ టి రమేష్ బాబు, అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్, లైజాన్ ఆఫీసర్లు, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, భద్రాచలం జైలరు, ఇల్లందు జైలరు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టీవీని దొంగిలించిన వ్యక్తికి జైలు శిక్ష.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జూన్ 29,
ఎల్ఈడి టీవీని దొంగిలించిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి( ఫుల్ అడిషనల్ చార్జ్ మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ) బత్తుల రామారావు శనివారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం రామ టాకీస్ ఏరియా కు చెందిన రాజు 19-02-2024 న ఉదయం రామవరం వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి తన ఇంటి తలుపులు తీసి ఉండి సామానులు చిందరవందరగా పడి ఉన్నవని, గోడకు ఉన్న" ఎల్ఈడి టీవీ 32" కనిపించలేదని దాని విలువ 15 వేల రూపాయలు ఉండునని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై జి.విజయ కేసు నమోదు చేసుకుని, తన దర్యాప్తు లో చుంచుపల్లి మండలం పెనుబెల్లికి చెందిన ఎనుముల సాంబశివరావు వద్ద రికవరీ చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్ట్ లో ఏనుముల సాంబశివరావు నేరము అంగీకరించాడు. జడ్జి ఎనుముల సాంబశివరావుకు ఐదు నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం కర్ణాకర్, ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఏ. నరసింహారావు సహకరించారు అని తెలిపారు.

# పదవి విరమణ పొందుతున్న సత్యనారాయణ శాలువా ఘనంగా సత్కరించిన జిఎం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,కొత్తగూడెం జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 30న పదవి విరమణ పొందుతున్న పోగుల సత్యనారాయణ, డిప్యూటీ సూపరిండెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ నందు 37 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరములు పూర్తయి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, శాలువా మెమొంటో మరియు స్వీట్ బాక్స్ లతో ఘనంగా సన్మానించారు అనంతరం కొత్తగూడెం జిఎం ఆఫీస్ లోని అధికారులు ఉద్యోగులు అందరూ సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ పోగుల సత్య నారాయణ, డిప్యూటీ సూపర్డెంట్ గా కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు. సత్య నారాయణ 1987 సంవత్సరంలో బదిలీ కోల్ పిల్లర్ గా వారి యొక్క ఉద్యోగాన్ని ప్రారంభించి అంచలం చలుగా ఎదిగి డిప్యూటీ సూపర్డెంట్ గా పదవి విరమణ పొందుతున్నారని తెలియజేశారు, వారు కొత్తగూడెం ఏరియా జీతభత్యాలు మరియు ఇంక్రిమెంట్ బేసిక్స్ అప్డేషన్స్ మరియు ఇతర పేషెంట్ పనులను త్వరితగతిన ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తి చేసి వారికి ఎటువంటి సందేహాలను వ్యక్త పరిచినట్లయితే వాటిని నివృత్తి చేసేవారు అలాగే దాదాపుగా 5 వేజ్ బోర్డ్ లలో పనిచేసిన ఉద్యోగులకు ఏరియల్ మరియు బేసిక్ ఫికేషన్ ల కొరకు కార్పొరేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ వారు సత్యనారాయణని డిప్యూట్ చేసుకొని వారి యొక్క సర్వీస్ తీసుకునేవారు దానిని గమనిస్తేనే వారి పనితనం తెలుస్తుందని తెలియజేశారు. అలాగే వారికి పనిపై ఉన్న నిబద్ధత తెలియజేస్తున్నాయి. వారికి కేటాయించిన పనిని టైం అంటున్న చూడకుండా పూర్తి చేసేవారని అన్నారు.

ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు ఎస్ ఓ టు జి ఎం జి వి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ, ఎం) వి. దుర్గాప్రసాద్, ఏజీఎం(ఫైనాన్స్) కే హన సుమలత, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జై గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (సర్వే) ఎస్. సదానందం, డీజీఎం (ఐడి ) ఎన్. యోహాన్, డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి మాధవ్, ఐటీ మేనేజర్ కె. శేషశ్రీ, జిఎం ఆఫీస్ ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ సిహెచ్.సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సౌజన్య, ఇతర అధికారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ సాక్ష్య అధినియ చట్టంపై అవగాహన సదస్సు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,జూలై 1 నుండి అమలు కానున్న కొత్త న్యాయ చట్టాల లో ఒకటైన భారతీయ సాక్ష్య అధినీయ చట్టం 2023 ( రద్దయిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 ) జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కొత్తగూడెం న్యాయవాదులకు శనివారం అవగాహన కల్పించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ శనివారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చట్టాలలో ఒకటైన భారతీయ సాక్ష అధినియ చట్టం 2023 పై పాత చట్టంలోని, కొత్త చట్టంలోని సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశధీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో అనేక%శీ% నిర్వహిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు న్యాయవాది మారపాక రమేష్ వందన సమర్పణ చేయగా, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 3న బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి...

● రావులపల్లి రాంప్రసాద్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,జూలై 3వ తేదీన దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామం నందు వివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరగనుందని పార్టీ నాయకులు. కార్యకర్తలు. ప్రజా ప్రతినిధులు. ముఖ్య నాయకులు. ఉద్యమ నాయకులు. హాజరై జయప్రదం చేయాలని
ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే. కాంతారావు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు. మిగతా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొంటారని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు..

## భద్రాచలం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పల్నాటి ప్రశాంత్.

మానవ హక్కుల రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పల్నాటి ప్రశాంత్, డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొచ్చర్ల జోసెఫ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని జాతీయ వినియోగదారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పల్నాటి ప్రశాంత్ డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొచ్చర్ల జోసెఫ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం పల్నాటి ప్రశాంత్ ఎమ్మెల్యే దృష్టికి భద్రాచలంలో కొంతమంది ఆదివాసీలు సమస్యలను తీసుకువెళ్లారు. భద్రాచలం పట్టణంలోనే కొంతమంది ఆదివాసీల గుడెంకు కరెంటు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను దయచేసి పరిష్కరించాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా అధికారులతో మాట్లాడి ఆదివాసి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. డి హెచ్ పి ఎస్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి కోచర్ల జోసెఫ్. ప్రసాదు. బాబు. ప్రవీణ్. పాయం రమ. ఈసం లక్ష్మి. మరియు బాధిత ఆదివాసీలు పాల్గొన్నారు....

## భ్రూణ హత్యలు ప్రేరేపిస్తున్న కారణంతో నాగేంద్ర హాస్పిటల్స్ సీజ్




భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు
డిఎంహెచ్ఓ కోటాచలం

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 29
భ్రూణ హత్యలు ప్రేరేపిస్తున్న కారణంతో నాగేంద్ర హాస్పిటల్ ను చీజ్ చేశామని డి ఎం హెచ్ ఓ కోటాచలం అన్నారు. సూర్యాపేట జిల్లా
చివ్వెంలా మండలం ఎంజి నగర్ తండా కు చెందిన సుహాసిని వయసు 25 సంవత్సరాలు, 3 రోజుల క్రితం చనిపోగా లింగ నిర్ధారణ చేసి భ్రూణ హత్యలకు పాల్పడుతున్న ముఠా గర్భిణీ మరణానికి కారణం అయినందున, ప్రాథమిక విచారణలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో హుజూర్ నగర్ ఏరియ హాస్పిటల్ లో పని చేస్తున్న డా" నాగేందర్ కు మట్టంపల్లి లో గల నాగేందర్ హాస్పిటల్ కు సంబంధం ఉందని తేలడంతో ఆ హాస్పిటల్ నీ జిల్లా వైద్యాధికారి బృందం మూసివేయడం జరిగింది.జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయడం, భ్రూణ హత్యలకు పాల్పడడం చట్టరీత్య నేరం అని ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడిన,ప్రోత్సహించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య మీడియా అధికారి అంజయ్య గౌడ్ మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సూపర్వైజర్ రవికుమార్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవమానం తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం.

ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాదావత్తు తావూరియా.



సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం. తిట్టి కొట్టినందుకు మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య ప్రయత్నం యూరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామపంచాయతీ భీమ్లా తండా వాసులు బాదావత్తు తావూరియా సన్నాఫ్ బాలు గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సాగించుకుంటున్నారు, వారి పొలం పక్కన మద్దిశెట్టి నాగేశ్వరరావు సన్నాఫ్ జనార్ధన్ అనే వ్యక్తి బాదావత్తు తావూరియా జెసిపి తో రోడ్డు మరమ్మతులు చేయుస్తుండగా మద్దిశెట్టి నాగేశ్వరరావు అనే వ్యక్తి క్రూరమృగంగా బాగా తాగి దాడి చేయడం దాడితోపాటు కులం పేరు చెప్పి బండ బూతులు తిడుతూ తావూరియా అనే వ్యక్తికి బాగా కొట్టడంతో మనస్థాపం చెందిన తావురియా పురుగులు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు దీని నిమిత్తమై పోలీస్ శాఖ వారికి కాల్ చేయగా వారి సమక్షంలో జూలూరుపాడు గవర్నమెంట్ హాస్పటల్ నందు ఫస్ట్ ఎయిడ్ చేయించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు, అయినా కానీ కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్ కండిషన్ సీరియస్ గా ఉండటంతో కొత్తగూడెం ప్రైవేట్ హాస్పటల్ నందు చేర్పించగా ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాదావత్ తావూరియా.

# పరిశ్రమల శాఖ సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

- సౌత్ గ్లాస్ కంపెనీ యజమాని శైలేష్ అగర్వాల్ పై హత్య నేరం నమోదు చేయండి
- మృతుల కుటుంబాలకు నష్టపరిహారం కంపెనీ యాజమాన్యమే భరించాలి
- చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

సి కె న్యూస్ : సౌత్ గ్లాస్ ప్రైవేటు కంపెనీలో జరిగిన పేలుడుపై బీఆర్ఎస్ నేత, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్లాస్ పరిశ్రమలో జరిగిన పేలుడులో ఐదుగురు వలస కార్మికులు మరణించడం అత్యంత బాధాకరమని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.
శనివారం పరక్ నగర్ మండలం చింతగూడ గ్రామపంచాయతీ లోని సౌత్ గ్లాస్ అద్దాల పరిశ్రమను పరిశీలించారు. అంతకుముందు గాయపడ్డ కార్మికులను స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో పరామర్శించారు.
పరిశ్రమలో జరిగిన ప్రమాదం సంఘటన చూస్తూ ఉంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇప్పటికైనా అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్‌ను తక్షణమే నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. చనిపోయిన బాధిత మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అదేవిధంగా కంపెనీ యాజమాన్యం అదనంగా నష్టపరిహారం చెల్లించాలని నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు కారణమైన కంపెనీ యాజమాన్యం శైలేష్ అగర్వాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ముందుగా అతనిపై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలని నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏ పరిశ్రమ యజమానినీ ప్రభుత్వం వదలకూడదని హెచ్చరించారు. సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందించే నాయకులు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఆ తర్వాత కూడా పరిశ్రమల తీరుపై నిఘా పెట్టాలని సూచించారు. ఈ సంఘటనలో న్యాయం జరగకపోతే న్యాయపోరాటం చేస్తానని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో బాధిత, మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ నేత నవీన్ కుమార్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఫ్యాక్టరీల్లో వరుస ప్రమాదాలు



జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఐదు మంది కార్మికులు చనిపోవడం అత్యంత దారుణమని అన్నారు. పరిశ్రమలపై పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు నియోజకవర్గంలో పారిశ్రామిక వాడ ఎంతో గొప్పగా ఉందని దాదాపు 300 పై చిలుకు కంపెనీలు ఉన్నాయని, 40 వేల మంది కార్మికులు దాదాపు పనిచేస్తున్నారని ఇందులో ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఎక్కువగా ఉన్నారని నవీన్ రెడ్డి తెలిపారు. స్థానిక సౌత్ గ్లాస్ ప్రైవేటు కంపెనీలోని కంప్రెషర్ పేలడంతో ఐదుగురు దుర్మరణం చెందారని గాజు పరిశ్రమ కావడంతో కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయని ఈ ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారని విచారం వ్యక్తం చేశారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనీ పేలుడు సమయంలో 150 మంది కార్మికులు పనిచేస్తున్నారనీ కాగా, ఈ ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మృతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్ చక్కటి ప్రభాకర్ సింగల్ విండో డైరెక్టర్, టిఆర్ఎస్ నాయకులు యాదయ్య సంతోష్ అంజయ్య రమేష్ మాసయ్య గౌడ్ మామిడిపల్లి ఎంపీటీసీ రవీందర్ మాధవి, గుట్ట రాజు మధు సుధీర్ తదితరులు ఉన్నారు..

# న్యూ కమల హాస్పిటల్స్ సీజ్

- భ్రూణ హత్యలకు పాల్పడితే చర్యలు తప్పవు
- డి ఎం హెచ్ ఓ కోటాచలం



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 28
భ్రూణహత్యలకు పాల్పడటం మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారి పైన ప్రోత్సహించే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలియజేశారు. చివ్వెంల మండలం ఎంజీ తండాకు చెందిన సుహాసిని గర్భవిచ్ఛిత్తి జరిపిన న్యూ కమల హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసి ఆస్పత్రిలో రికార్డులను సేకరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న న్యూ కమల హాస్పటల్ ను మరియు అనుమతులు లేని కమల డెంటల్ హాస్పిటల్ సీజ్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలమైన ఆడ శిశువులను స్కానింగ్ చేసి కడుపులోనే చంపేయడం దారుణమని, జిల్లావ్యాప్తంగా గ్రామాల్లోని కొంతమంది ఆర్ఎంపి లు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించేందుకు ప్రజలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నట్టు ఫిర్యాదులు అందాయని ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించిన, నిర్వహించిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆశా కార్యకర్తలు లింగ నిర్ధారణ మరియు భ్రూణ హత్యలపై ప్రభుత్వం రూపొందించిన చట్టాల తీవ్రతను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ నిరంజన్, జిల్లా వైద్య మీడియా అధికారి అంజయ్య, కార్తిక్,ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**మృతుని కుటుంబానికి అండగా ఉంటాం ఆదూరి కిషోర్ రెడ్డి**



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 29:మఠంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి మామిడి కనకరత్నం గుండెపోటు రావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు గ్రామంలోని ఓ గ్రామ వైద్యుని దగ్గరికి తీసుకువెళ్లగా చాలా సీరియస్ గా ఉంది హుజూర్నగర్ హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని తెలుపగా వారు అక్కడ నుండి హుజూర్నగర్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్లు పరిశీలించి పరిస్థితి చాలా విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం సూర్యాపేటకు తీసుకువెళ్లాలని చెప్పగా వెంటనే కుటుంబ సభ్యులు అక్కడ నుండి తీసుకువెళ్లారు వైద్యం చేస్తుండగా అర్ధరాత్రి చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కనకరత్నం కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకునిగా పనిచేశారని వారి మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గాదే లూర్దు మరెడ్డి కొత్తపల్లి శౌరి ఏసు మల్ల రాములు మీసాల మధుబాబు ఎర్రమల హుస్సేన్ మామిడి జయరాజు ఎర్రమల్ల శాంత కుమారి మృతిని కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు

# సౌత్ గ్లాస్ పరిశ్రమను సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- కాలం చెల్లిన యంత్రాలతో కార్మికులను పొట్టన పెట్టుకున్నారు
- పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం
- సంఘటన స్థలంలోనికి మీడియాకు అనుమతి లేకపోవడంపై ఆగ్రహం
- మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం
- గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు..
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



సి కె న్యూస్ :పొట్ట చేత పట్టుకొని ఎక్కడి నుంచో వచ్చి బుక్కెడు మెతుకు కోసం చితికి పోతున్న కార్మికుల జీవితాలు ఇలా మారడానికి కేంద్రం తెచ్చిన పారిశ్రామిక చట్టాలు, పరిశ్రమల యజమానుల ఆగడాలే కారణమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. ఫరూక్ నగర్ మండలం బూర్గుల పరిధిలోని సౌత్ గ్లాస్ పరిశ్రమను శనివారం ఆయన సందర్శించారు. జరిగిన ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న ఆయన కార్మికులు నిన్నటి నుండి వస్తువులు ఉన్నారన్న విషయం తెలుసుకొని వారికి వెంటనే భోజనాలు అందించాలని కార్యకర్తలకు ఆదేశించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల పరిహారాన్ని అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడినట్లు వివరించారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన బాధితుల కుటుంబాలను కూడా ఆదుకుంటామని స్పష్టం చేశారు. పరిశ్రమల నిర్వహణలో లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అవి కార్మికులకు శాపంగా మారి పలు సందర్భాలలో వారి ప్రాణాలను తీస్తున్న యజమాన్యం కానీ, పరిశ్రమల సంబంధిత అధికారులు కానీ పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతే యజమాన్యం ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై సీరియస్ గా ఉన్నారని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నారని వెల్లడించారు. గతంలోనే పరిశ్రమల్లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. కార్మిక చట్టాలను సక్రమంగా అమల్లోకి తెచ్చి పరిశ్రమలను ప్రమాదాలకు అతీతంగా నడిపేలా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పని గంటలు పెంచి వేతనాలు తగ్గించి యాజమాన్యం వారి పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై కచ్చితంగా పోరాటం చేసి వారి ఆట కట్టిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన కార్మిక చట్టాలు పరిశ్రమ యజమానులకు లాభం చేకూరే విధంగా కేంద్రం వ్యవహరించిందని దీనివల్ల అనేక పరిశ్రమంలో కార్మిక చట్టాలు సరిగ్గా అమలు కావడంలేదని ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. పరిశ్రమ యజమాని శైలేష్ అగర్వాల్ ఎక్కడ ఉన్నారని? వారు ఎలాంటి సహాయక చర్యలు తీసుకున్నారని? ఎమ్మెల్యే శంకర్ ప్రశ్నించారు. స్థానిక కార్మికులు యజమాని నిన్న ప్రమాదం జరగగానే ఆయన పరారయ్యాడని, ఫోన్ కూడా స్విచ్చాఫ్ చేశారని కార్మికులు చెప్పగానే ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరు మనశ్శులా పశువులా ?సహాయక చర్యలు తీసుకోవాల్సిన చోట ఇలా యజమానులు వారిని ఇబ్బందులకు గురి చేస్తే వలస కార్మికులు ఎక్కడికి పోతారని వారి బాగోగులు ఎవరు చూసుకుంటారు అని ప్రశ్నించారు. వెంటనే స్థానిక ఏసీపీ రంగస్వామిని ఫోన్లో మాట్లాడారు. యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సంఘటనా పరంగా వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు..

# ఎంపీ ఓ ఆంజనేయులు కు ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 29 :మఠంపల్లి మండల ఎంపీ ఓ ఆంజనేయులు ఇంచార్జ్ ఎంపీడీవో గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీవో గా పనిచేస్తున్న మామిడి జానకి రాములు నేడు పదవీ విరమణ ఉన్నందున వారి స్థానంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గా ఎంపీ ఓ ఆంజనేయులుకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. జానకి రాములు ఆయన సొంత ప్లేస్ అయినా గరిడేపల్లి కి వేళ్ళి అక్కడ బాధ్యతలు తీసుకొని నేడు పదవీ విరమణ అవుతారని తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులు ఇన్చార్జి ఎంపీడీవో ఆంజనేయులును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శులు చంటి, రాజా, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్..

- ప్రతి శనివారం జిల్లా పోలీసులకు వీక్లీ పెరేడ్..
- క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్, యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్.





సంగారెడ్డి జిల్లా,సికె న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఆర్మ్డ్ రిజర్వ్ డియస్పి నరేందర్ ఆద్వర్యంలో రాజశేఖర్ రెడ్డి, రామ రావ్, హన్మి రెడ్డి ఆర్.ఐ. లు పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు, ట్రాఫిక్ సిబ్బందికి, హెూంగార్డ్ సిబ్బందితో వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, రోజువారీ విధులలో భాగంగా మెళకువలు నేర్చుకోవడం, డ్రిల్స్ ప్రాక్టీస్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు వ్యాయామం ఆరోగ్యానికి శ్రేయస్కరం అని సిబ్బంది, అధికారులు ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. శారీరకంగా శక్తి సామర్థ్యాలతో ఉన్నప్పుడే తమ విధులు సక్రమంగా నిర్వహించగలమని, ప్రతి ఒక్కరికి ఫిజికల్ ఫిట్నెస్ తప్పనిసరి అన్నారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ పరేడ్ నందు అధికారులకు విన్నవించుకోవడానికి వీలుంటుందని, పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, జిల్లాకు, తెలంగాణ పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

- పదవి విరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ. బి. హన్మంత్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్.



సంగారెడ్డి జిల్లా, సికె న్యూస్ : ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 1982 లో పోలీసు శాఖలో ఎ.ఆర్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కూంబింగ్, వివిధ రకాల అపరేషన్స్ నిర్వహించడం జరిగింది. తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని, వారందించిన సేవలకు గాను సేవా పతకం, కాష్ రివార్డ్స్ అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. ఆర్మ్డ్ రిజర్వ్ సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు.
రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం, ఎఆర్. డియస్పి నరేందర్, ఆర్.ఐ. రాజశేఖర్ రెడ్డి, రామరావ్ హన్మిరెడ్డి మరియు ఆర్.ఎస్.ఐ. బి. హన్మంత్ రెడ్డి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దుబ్బాక ఆకాష్ రెడ్డి

చౌటుప్పల్. సికె న్యూస్ :మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి, యువనాయకులు దేశట్ల రాజుయాదవ్,నూనె వినోద్ యాదవ్ లు వారిని మర్యాదపూర్వకంగా శనివారం కలవడం జరిగింది.